అన్న ప్రసాదం వితరణ

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో మాల ధారణ స్వాములకు సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు చిమట పట్టాభి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉభయ దాతలను ఆశీర్వదించారు. ఉభయ దాతలు ప్రముఖ రియల్టర్ తిరువీధి జనార్దన్ రావు, ఉప్పలపాటి హరిబాబు, మలినేని శ్రీనివాసులు, ఎర్రసింగ్ రాంబాబు, దిండు మాల్యాద్రి, సుంకే మోహన్ రావు, మిరియం రామారావులకు దేవస్థానం చైర్మన్లు గుత్తి వెంకటరాజా, కావిటి వెంకటసుబ్బయ్యలు తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప, భవానీ, గోవింద, శివ, ఆంజనేయ స్వాములు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

ఉచిత మెడికల్ క్యాంప్

విశాలాంధ్ర - మర్రిపూడి : మండలంలోని వేమవరం గ్రామములో జ్వరాల కారణంగా మర్రిపూడి పీహెచ్సీ డాక్టర్ వీరబాబు సమక్షములో సోమవారం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ ముప్పరాజు సుబ్బయ్య, పంచాయితీ అభివృద్ధి అధికారి వేము రామాంజనేయులు సమక్షములో గ్రామములో ఏబెట్, ఫాగింగ్ చేపించడం జరిగింది. కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

చౌడమ్మ దేవస్థాన స్థల ఆక్రమదారులపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర -వెలిగండ్ల: మండలంలోని వెలిగండ్ల ప్రధాన కుదలి వద్ద ఉన్న చౌడమ్మ దేవస్థానం స్థలం నందు కొంతమంది పక్కనే నివాసం ఉంటున్న వారు అక్కడికి ఆలయ భక్తులు, కమిటీ సభ్యులు చేరుకోగా బూతులు తిడుతూ ఇక్కడకు రావద్దంటూ దుర్భాషలాడుతున్నారని గతంలో ఎన్నోసార్లు అధికారులకు విన్నవించిన స్పందించటం లేదని సోమవారం కనిగిరిలోని ఆర్డీవో కార్యాలయం వద్ద గ్రీవెన్స్‌లో ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డికి అర్జీ అందజేశారు తమరు ఈ విషయంపై దృష్టి సాధించాలని మాజీ సర్పంచ్ చౌడారెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరి మౌలాలి, సింగిల్ విండో డైరెక్టర్ యద్దనపూడి సాల్మన్ రాజ్ విజ్ఞప్తి చేశారు. వారు మాట్లాడుతూ మండల హెడ్ కోటర్ అయిన వెలిగండ్లలో చౌడమ్మ దేవస్థానం ఉందని కొంతమంది అక్కడే నివాసం ఉండటంతో దేవస్థాన స్థలాన్ని ఆక్రమిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని అర్జీ అందజేసినట్లు తెలిపారు ఈ క్రమంలో ఆర్అండ్‌బి ఈఈ అన్ని కలిసి సమస్యను తెలియజేసి అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు యువి సుబ్బారావు, ఏవి నాగేశ్వరరావు, ప్రసాద్, ఆదినారాయణ ఉన్నారు.

ఎమ్మెల్యే 'ఉగ్ర' ఆదేశాలతో వడ్లమూడి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - పామూరు రూరల్ : మండలం లక్ష్మీనరసాపురం గ్రామానికి చెందిన గొల్లపల్లి శేషయ్య (46) ఇటీవల గుండెపోటుతో చెన్నైలోని వైద్యశాలలో మరణించారు. శేషయ్య సతీమణి గొల్లపల్లి ఎలిశమ్మ రోజువారి కూలీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆ కుటుంబానికి కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో విఎస్ఆర్ మైన్స్ అండ్ మినరల్స్ అధినేత వడ్లమూడి నాగేంద్రబాబు ప్రతినిధి మన్నెం వెంకట స్వామి 50 వేల రూపాయల నగదును సోమవారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డిల చేతల మీదుగా ఎలిశమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసాపురం టిడిపి నాయకులు మద్దిశెట్టి రవిశంకర్, మోపాడు టీడీపీ గ్రామ అధ్యక్షుడు మోరుబోయిన గిడ్డయ్య యాదవ్, పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య, వీఎస్ఆర్ మేనేజర్లు సయ్యద్ బాబు, ఈర్ల ఏడుకొండలు, మోపాడు టీడీపీ నాయకులు యరశింగ్ రాయుడు పాల్గొన్నారు.

పామూరులో వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-పామూరు : ఒక యువకుడు లాడ్జిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం ఉదయం వెలుగులోనికి వచ్చింది. పోలీసులు వివరాలు ప్రకారం నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం కనియం పాడుకు చెందిన సంగ వెంగబాబు (33) స్థానిక నెల్లూరు రోడ్డులోని శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం సమీపంలో గల శ్రీ బాలాజీ రెసిడెన్స్‌లో ఈనెల రెండవ తేదీ నుండీ ఉంటున్నాడు. యువకుడు బెంగళూరులో వంట మాస్టర్‌గా పని చేసేవాడు. కుటుంబ కలహాలు లేక అప్పులు బాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకొని ఉంటాడని అను కుంటున్నారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

వైద్య కళాశాలల్లో ప్రైవేటు భాగస్వామ్యంపై ప్రజల్లో ఆగ్రహం : ఎమ్మెల్యే కదిరి

విశాలాంధ్ర-సిఎస్ పురం : వైద్య కళాశాలలను ప్రవేట్ పరం చేయాలని చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరశీలకులు కదిరి బాబురావు అన్నారు. సోమవారం ఒంగోలులోని వైసీపీ కార్యాలయంలో ప్రకాశం జిల్లా విస్తృత స్థాయి సమావేశం రిజినల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు పాల్గొన్నారు. వైద్యాకళాశాలను ప్రవేట్ పరం చేయడంపై నియోజకవర్గాలలో జరిగిన కోటి సంతకాల సేకరణ పత్రాలను 10న జిల్లా కేంద్రాలకు పంపాలని, 15న జిల్లా కేంద్రం నుండి తాడేపల్లి కేంద్ర కార్యాలయానికి పంపడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలో పార్టీ బలోపేతంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ పరశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి గారు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, నియోజకవర్గ ఇంచార్జులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను సహించం

- 18న సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా
- జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పిలుపు

విశాలాంధ్ర-మార్కాపురం : అట్టడుగు వర్గాల విద్యార్థులకు, ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు గత ప్రభుత్వం మంజూరు చేసిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ ఈ నెల 18న మెడికల్ కాలేజీ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ అన్నారు. జిల్లా సీపీఐ కార్యవర్గ సమావేశం సోమవారం సాయంత్రం స్థానిక పూలసుబ్బయ్య శాంతి భవనంలో జరిగింది. నారాయణ మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యతను ఇచ్చి మరింత సేవలు అందించాల్సిన పాలకవర్గాలు ప్రభుత్వ ఆధీనంలో ఉన్న మెడికల్ కళాశాలలను కొంతమంది కాంట్రాక్టర్లకు దారాధత్తం చేయాలనుకోవడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. మెడికల్ కాలేజీని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళితే పేద విద్యార్థులకు వైద్యవిద్య దూరమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడటంతో పాటు మరింత బలోపేతం చేస్తామని పదేపదే వాగ్దానం చేసిన చంద్రబాబు అధికారం అనంతరం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆస్తులను విక్రయిస్తూ ప్రైవేటు బాట పడుతున్నారని విమర్శించారు. మెడికల్ కాలేజీ మంజూరు కావాలంటే అనేక ఆంక్షలు దాటుకొని వస్తుందని అలాంటిది ఇక్కడ కాలేజీ మంజూరై నిర్మాణ దశ కూడా 70 శాతం పూర్తయిన మెడికల్ కాలేజీని ప్రైవేటు వ్యక్తులకు దారాధత్తం చేసే హక్కు ఈ ప్రభుత్వానికి ఎవరిచ్చారని ఆయన ప్రశ్నించారు. ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాల్లో వెనుకబడిన పశ్చిమ ప్రకాశంలో వైద్య సేవలకోసం సుదూర ప్రాంతాలైన కర్నూలు, గుంటూరు, ఒంగోలు ప్రాంతాలకు వెళ్లడం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న మెడికల్ కాలేజీని ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే దురుద్దేశపూర్వకంగా ప్రైవేటు రంగానికి అప్పచెప్పాలనుకోవడం ఈ ప్రాంత ప్రజలను మోసం చేయడమేనని ఆయన అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజల మనోభావాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మెడికల్ కళాశాలలను కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. మార్కాపురం జిల్లాలో అంతర్భాగంగా ఉన్న దర్శి నియోజకవర్గాన్ని ఉంచాలని కోరుతూ ఈ నెల 15వ తేదీ సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటరావు, పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కెవి కృష్ణగౌడ్, ఎస్‌కె యాసిన్, నాయకులు అందె నాసరయ్య, నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి ఎస్‌కె కాశిం, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామకృష్ణ, డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయు జిల్లా కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

అధ్యక్షుడిగా చేతల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా గవిని శివశంకర్

విశాలాంధ్ర-ఒంగోలు : ఏపీ ఎస్టీయు ప్రకాశం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా చేతల శ్రీనివాసరావు, గవిని శివశంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయు ఎపి) 79వ వార్షిక కౌన్సిల్ సమావేశం మల్లయ్య లింగం భవన్ ఒంగోలు నందు ఎస్టీయు ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఎర్రయ్య అధ్యక్షతన జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయిందని ఎన్నికల అధికారి రమణారెడ్డి, ఎన్నికల పరిశీలకులు శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా అధ్యక్షునిగా చేతల వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గవిని శివశంకర్, గౌరవాధ్యక్షునిగా కడియాల ప్రసాదు, రాష్ట్ర కౌన్సిలర్స్‌గా వేమ శేషు, చల్లా శ్రీనివాసులు, పొతకమూరి.కృష్ణయ్య, పిగిలి. కొండయ్య,నాగయ్య, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయాలని,పిఆర్సీ నియామకం చేపట్టాలని, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ ఎగ్జామ్ నుండి మినహాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సహాయ కార్యదర్శి వెంకట్రావు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఆదినారాయణ, ఎస్ టి యు నాయకులు నరసింహారెడ్డి, మేకల మోహన్ రావు, గద్దగుంట వెంకటేశ్వర్లు, కాపులూరి వెంకటేశ్వర్లు, వేల్పుల రమేష్, రవికిరణ్ యాదవ్, మాలిరావు, రమేష్ మధుసూదన్ రావు, చల్లా అంకరాజు. రమణయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ట్రాక్టర్

తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర-పీసీపల్లి : పీసీపల్లి పడమర పోతవరంలో ప్రమాదం చోటు చేసుకుంది. ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టి స్కూలు ప్రహరీ గోడను ఢీ కొని పాఠశాలలోకి ట్రాక్టర్ దూసుకెళ్లింది. ఆ సమయంలో విద్యార్థినీ విద్యార్థులు భోజనం అనంతరం ప్రమాదం జరిగిన స్థలానికి సమీపంలో పాఠశాల ప్రాంగణంలో ఉన్న చేతి పంపు వద్ద ఉండడంతో పెను ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే జంగాలపల్లి గ్రామానికి చెందిన కొండయ్య అనే వ్యక్తి ట్రాక్టర్ పై అగ్రహారం నుంచి జంగాలపల్లి వెళుతుండగా నేరేడుపల్లి గ్రామానికి చెందిన దేవేంద్ర అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై నేరేడుపల్లి నుంచి అగ్రహారం వైపు వెళుతుండగా పోతవరం ఎలిమెంటరీ స్కూల్ దగ్గరికి వచ్చేసరికి ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ద్విచక్ర వాహనదారున్ని ఢీ కొన్నది. ట్రాక్టర్ డ్రైవర్ కంగారు పడడంతో బ్రేకు వేయబోయి ఎక్సలేటర్ ఇవ్వడంతో ట్రాక్టర్ వేగం పెరిగి పాఠశాల ప్రహరీని ఢీకొని ఆగిపోయింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనదారునికి గాయాలయ్యాయి వెంటనే స్పందించిన స్థానికులు గాయపడ్డ వ్యక్తిని సమీపంలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.

విద్యార్థులు లేకపోవడంతో తప్పిన ప్రమాదం :-

ప్రమాదం జరిగిన సమయంలో పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులు భోజనం చేసి పాఠశాల ప్రాంగణంలోనే ఉన్న చేతిపంపు వద్ద చేతుల శుభ్రపరుచుకుంటుండగా హఠాత్తుగా ప్రహరీ గోడను ఢీకొంటూ ట్రాక్టర్ లోపలికి రావడంతో విద్యార్థినీ విద్యార్థులు ఉలిక్కిపడ్డారు. మరి కాసేపు సమయం జరిగి ఉంటే విద్యార్థులు భోజన విరామం సమయం కావడంతో ప్రమాదం జరిగిన ప్రాంతంలో ఉంటే పెను ప్రమాదం జరిగి ఉండేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టకేలకు విద్యార్థులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

శ్రీబిరే దంపతుల సహకారంతో జడ్పీహెచ్ పాఠశాలలో స్టాఫ్ గది ప్రారంభం

విశాలాంధ్ర-సిఎస్‌పురం : మండలంలోని దర్శిగుంటపేట గ్రామానికి చెందిన స్వర్గీయ గోదాసు లింగయ్య, ఆది లక్ష్మమ్మ జ్ఞాపకార్థంగా వారి అల్లుడు, కూతురు శ్రీబిరే వెంకటసుబ్బయ్య - రత్తమ్మ దంపతులు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోసం నిర్మించిన ఆధునిక సౌకర్యాలతో కూడిన స్టాఫ్ గదిని సోమవారం ఘనంగా ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.ఎం.రసూల్ మాట్లాడుతూ నూతన స్టాఫ్ గది అందుబాటులోకి రావడంతో ఉపాధ్యాయులకు, బోధన కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పాఠశాల విద్యాభివృద్ధి కోసం తమ కుటుంబ పెద్దల జ్ఞాపకార్థం దాతృత్వంతో ముందుకొచ్చిన దాత శ్రీబిరే వెంకటసుబ్బయ్య-రత్తమ్మ దంపతులను పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దండే శ్రీనివాసులు, గంజరపల్లి వెంకటేశ్వర్లు, గోదాసు రమణయ్య, పాఠశాల చైర్మన్ గోదాసు పద్మ, గ్రామ పెద్దలు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎంసి సభ్యులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ అభినందనీయం

ప్రధానోపాధ్యాయులు పేట తిరుపతి రెడ్డి

విశాలాంధ్ర-పామూరు రూరల్ : విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు, పుట్టిన గ్రామానికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ప్రధానోపాధ్యాయులు పేట తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం లక్ష్మీ నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ చల్లా శ్రీమాన్య ఆర్థిక సహాయంతో స్టడీ మెటీరియల్ అందజేశారు. తిరుపతి రెడ్డి మాట్లాడుతూ నాయబ్ రసూల్ స్వయంకృషి సేవా సంస్థను స్థాపించి పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతల సాయంతో కృషి చేయడాన్ని అభినందించారు. విద్యార్థులు బాగా చదివి రానున్న పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. స్వయం కృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సయ్యద్ ఖాదర్ వలీ, షేక్ ఖాజా హుస్సేన్, ఏవి సుబ్బరాజు, పి.గాయత్రి, పి శోభకుమారి, జి జ్యోతిలక్ష్మి, ఎస్కే ఖాజా మస్తాను, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : అనుమానస్పదంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన దోర్నాలలో సోమవారం చోటుచేసుకుంది. దర్శనం చిన్న యేసులు 56 సంవత్సరాలు, చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెలుగు చూసింది. సమాచారం అందిన వెంటనే ఎర్రగొండపాలెం సిఐ అజయ్, దోర్నాల ఎస్ఐ వి.మహేష్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. కుటుంబ సభ్యులు ఇది అనుమానాస్పదంగా ఉందని, పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి 5 మంది పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఏఎంసీ చైర్మన్‌ల రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షుడిగా యారవ

విశాలాంధ్ర-పామూరు : ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్‌ల సంఘం సమావేశం ఆదివారం మంగళగిరిలో జరిగింది. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రమా శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఆమె ఎన్నిక పట్ల మండల ఎన్డీఏ కూటమి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

పల్స్ పోలియో విజయవంతం చేయండి

- కలెక్టర్ రాజాబాబు పిలుపు
- వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర- ఒంగోలు : ఈ నెల 21న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కలెక్టర్ రాజాబాబు పిలుపునిచ్చారు. ఒంగోలు కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరమునందు ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజా బాబు, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి అయిన డా.టి.వెంకటేశ్వర్ల చేతులమీదుగా పల్స్ పోలియోకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఇందులో బాగంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.టి.వెంకటేశ్వర్లు, అర్జీదారులకు మరియు అధికారులకు పల్స్ పోలియో గురించి వివరిస్తూ పల్స్ పోలియో కార్యక్రమము డిసెంబర్ 21వ తేది అనగా ఆదివారం జరుగుతుందని, అలాగే 22, 23వ తేదీలలో గృహ సందర్శనాల ద్వారా పల్స్ పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. పల్స్ పోలియో చుక్కలు అప్పుడే పుట్టిన బిడ్డ దగ్గరనుండి 5 సంవత్సరాల లోపు పిల్లలు అందరికి పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. జిల్లాలో ప్రతి ప్రాథమిక, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ప్రతి వార్డ్ మరియు గ్రామములయందు ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్వాడి సిబ్బంది మరియు వాలెంటీర్స్ ద్వారా పోలియో చుక్కలు అందించాలని తెలిపారు. ఇండియాను పోలియో రహిత దేశముగా గుర్తించారని, కానీ ప్రక్కనున్న పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ లాంటి ఇతర దేశాలలో పోలియో కేసులు ఉన్నందువలన ముందుజాగ్రత్తగా నేషనల్ ఇమ్యునైజేషన్ డే లో బాగంగా పల్స్ పోలియో కార్యక్రమ్మాన్ని చేపట్టారని తెలిపారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమము 1995 వ సవత్సరము నుండి నిర్వహిస్తున్నారు అని తెలిపారు. ఈ పల్స్ పోలియో చుక్కలు రైల్వే స్టేషన్ ల యందు, బస్ స్టాండ్‌ల యందు, సంచార జాతులు ఆవాసాల యందు, ఇటుక బట్టీల యందు, బిల్డింగ్లు కట్టే ప్రదేశాలయందు పల్స్ పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఈ పల్స్ పోలియో చుక్కల వల్ల పోలియో వ్యాదిని నిర్మూలించాలని ప్రతి పిల్లవాడికి పోలియో చుక్కలు వేయాలని ప్రతి చోట పోలియో వాక్సిన్ అందరికి అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిసారి రెండు చుక్కలు పోలియో ఫ్రీ నిరంతరముగా విజయం సాధించాలని తెలిపారు. ఇంటేన్సిఫైడ్ పల్స్ పోలియో ఇమ్మునైజెషన్ కార్యక్రమము డిసెంబర్ 21 వ తేది 2025 వ సవత్సరం జరుగుతుంది. ఈ పల్స్ పోలియో సమాచారం ఈ క్రింది టేబుల్ నందు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో డి.ఐ.ఓ.డా. కమలశ్రీ, జిల్లా ఆరోగ్య విస్తరణ మరియు మీడియా అధికారి బెల్లం నరసింహ రావు, సరోజినీ, డి.శ్రీనివాసరావు, శ్రీదేవి పాల్గొని విజయవంతం చేసారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - పొదిలి : పట్టణంలోని ఎన్‌జిఓ హోంలో గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను ప్రకాశం జిల్లా గాండ్ల సంఘం సలహాదారులు తంగెళ్ళ నాగభూషణం, రాష్ట్ర సంఘం నాయకులు చిట్టెంశెట్టి శ్రీనివాసులు జిల్లా యూత్ కన్వీనర్ రోషన్ బాబు చేతుల మీదుగా నూతన కాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం పొదిలి యూనిట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు, దాసరి గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం రిజిస్టర్ నెంబర్ 366/2025తో పొదిలి యూనిట్‌కు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొనడమైనది. అధ్యక్షులుగా చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు, ప్రధాన కార్యదర్శిగా దాసరి గురుస్వామి సహధ్యక్షులుగా మాడిశెట్టి హారిక సహకార దర్శిగా చిట్టెం శెట్టి శ్రీనివాసులు కోశాధికారిగా బూదాటి వెంకట నిమ్మేశ్వరరావు ఎగ్జిక్యూటీ మెంబరుగా దుడ్డు శంకర్రావు ముత్యాలపాటి రామారావు ఆళ్ల చెరువు విక్రమార్క్ చాకిరాల చంద్రకుమారి లను ఎన్నుకొని ప్రమాణ స్వీకారం చేశారు.

IN THE HONOURABLE COURT OF THE II ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VISAKHAPATNAM

E.P.161/2020 in O.S.689/2017

Between :
Thadala Naga Saibabu ..DHr
and
Janga Sobhan Babu (died) and Others ...JDRs

To,
JDRs:- 3 & 4
Janga Rahul, S/o. Late Sobhan Babu, residing at D.No.7-32, Ambedkarnagar, Church Street, Parchuru Village & Mandal, Prakasam District.
Janga Jayasree, D/o. Late Sobhan Babu, residing at D.No. 7-32, Ambedkarnagar, Church Street, Parchuru Village & Mandal, Prakasam District.

NOTICE

Take Notice that the above Execution Petition filed by the DHr under Order 21 Rule 46 of C.P.C. in which the Honourable Court ordered notice to you. Therefore, you are hereby summoned to appear in the above court, in person or through an advocate duly instructed and able to answer all material questions relating to the above matter on **29-12-2025 at 10.30 a.m.** in default of your appearance on that day, the matter will be determined in your absence.

(By Court Order)
BEVARA SIMHACHALAM,
Advocate for the Decree Holder
Visakhapatnam, Cell: 9700737477, 8639048885

13న సీపీఐ శతవార్షికోత్సవం

విశాలాంధ్ర-కనిగిరి : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో 13న తేదీన ఏలూరులోని స్ఫూర్తి భవనమునందు రాష్ట్రస్థాయి సదస్సు జరుగుతుందని ఆ సదస్సును జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రకాశం జిల్లా కార్యదర్శి జిపి రామారావు ఒక ప్రకటనలో కోరారు. భూ సంస్కరణలు చట్టం 1975లో అమలులోకి వచ్చినప్పటికీ. మిగులు భూములను పేదలకు పంచకుండా భూస్వాములకు వేల ఎకరాలు దారాదత్తం చేస్తున్నారని తెలిపారు. పేదలకు ఆత్మగౌరవం,ఉపాధి, సామాజిక న్యాయం కల్పించాలని అమర్ త్యాగాలు చేసిన భారత్ కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100 సంవత్సరాల గౌరవవర్తంగా డిసెంబర్ 13వ తేదీ శనివారం ఏలూరు నగరంలోని స్ఫూర్తి భవనం నందు ఉదయం 11 గంటలకు సదస్సు నిర్వహించడం జరుగుతున్నది ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య. ద్వారా దీపం మాసపత్రిక చీఫ్ ఎడిటర్ డివివిఎస్ శర్మ. వ్యవసాయ కార్మిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జల్లి విల్సన్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరావు గారు ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ ఉప ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రావు తదితరులు హాజరవుతున్నారు.కాబట్టి వ్యవసాయ కార్మికులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రామారావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఎఫర్ట్ ఆధ్వర్యంలో సుస్థిర వ్యవసాయ సదస్సు

విశాలాంధ్ర- కురిచేడు : మండలంలోని ఆవులమంద గ్రామపంచాయతీ కొత్తూరు గ్రామంలో ఎఫర్ట్ ఆధ్వర్యంలో మిర్చి రైతులకు సుస్థిర వ్యవసాయ సదస్సు కార్యక్రమమును సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా విచ్చేసిన రిసోర్స్ పర్సన్ లక్ష్మి రెడ్డి మాట్లాడుతూ మిరప పంటలో అనేక రకమైన మందులు వాడుతున్నామని, మంచి దిగుబడి సాధించుటకు కొత్త పద్ధతులు పాటించాల్సింది ఉందని, మిరపకు గిట్టుబాటు ధరలు లేక పెట్టుబడులు అధికంగా పెడుతున్నామని, వాతావరణంలో మార్పులు జరుగుతున్నాయని, వేసవిలో లోతైన దుక్కులు వేయాలని, పిఎండిఎస్ (ప్రీ మాన్ సూన్ డ్రై షోయింగ్)ను చల్లాలి. ఇందులో ఐదు రకాల పప్పు దినుసులు ఉంటాయని, ఇవన్నీ కూడా గతంలో మనం వాడిన కెమికల్ కు మంచి సూక్ష్మజీవులు తయారై రసాయన మందులు ప్రభావాన్ని తగ్గించుతుంది. ఈ కార్యక్రమంలో సమున్నతి ఫౌండేషన్ వినోద్, కోర్టేవా ఫౌండేషన్ వెంకటరెడ్డి, ఎఫర్ట్ సంస్థ జెస్సి గ్లోరీ, కోటేశ్వరరావు గ్రామస్తులు మహిళలు పురుషులు పాల్గొన్నారు.

ఆర్వో ప్లాంట్ బహూకరణ

విశాలాంధ్ర -కంభం : మండలంలోని జంగగుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రకాశం గ్లోబల్ ఎన్నారై ఫోరమ్ (పిజిఎనెప్ఎఫ్) వారి సహకారంతో రెండు లక్షల విలువ చేసే ఆర్వో ప్లాంట్‌ను విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు అవసరమయ్యే రూ.20,000ల విలువ చేసే గ్రంథాలయ పుస్తకాలను సోమవారం బహూకరించారు. ఫోరం వ్యవస్థాపకులు గుళ్ళపల్లి. శ్రీనివాసులు ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించి విద్యార్థులకు శుద్ధ జలాన్ని అందించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ సదరు సంస్థ ద్వారా జిల్లాలోని దాదాపు 150 పాఠశాలలకు వివిధ రకాల సౌకర్యాలను గతపది సంవత్సరాలుగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మనుమాచు.సుజాత, చైర్మన్ శ్రీనివాసులు రిటైర్డ్ ఎంఈవో రంగయ్య మండల విద్యాశాఖధికారి టి.అబ్దుల్ సత్తార్.టి శ్రీనివాసులు, పాఠశాల సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మార్కాపురం జిల్లా ఏర్పాటు హర్షణీయం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మార్కాపురం జిల్లా ఏర్పాటుకు ఆమోదం తెలిపి నందుకు కృతజ్ఞతగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మార్కాపురం ఎమ్మెల్యే కందులు నారాయణరెడ్డిల ఫ్లెక్సీకి సోమవారం సాయంత్రం మండలంలోని ఎదుర్లపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యే కందులకు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం జిందాబాద్ కందుల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఎం బాబురావు ,టిడిపి మండల ప్రధాన కార్యదర్శి జవాజి భాషాపతి నాయుడు, వెలుగొండ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కాశిరెడ్డి,సొసైటీ అధ్యక్షుడు కనకం నరసింహారావు, తెలుగు యువత నాయకుడు ముప్పా కాటమరాజు, కోడే గురవయ్య, సింగారెడ్డి జయరాం రెడ్డి రెడ్డి అంకాల రోశయ్య ఎర్రయ్య, ఎల్లయ్య ఆవులయ్య శ్రీనివాసులు రెడ్డి బ్రహ్మారెడ్డి, కాశీరావు కాశయ్య తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీఎన్‌ను కలసిన విజయ్ కుమార్

విశాలాంధ్ర-చీమకుర్తి : సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్‌ను తొర్రగుడిపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు మొండితోక అహారోన్, క్రిస్టియన్ కాలనీ వాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు తొర్రగుడిపాడు గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను వివరించారు. డిసెంబర్ 21వ తేదీన తొర్రగుడిపాడులో నిర్వహిస్తున్న సెమీ క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఆహ్వానించారు. వీరితోపాటు పాస్టర్ మున్నంగి జాన్ రాజు, కొమ్ము ఆమోస్, అబ్రహం, శామ్యూల్, స్టీవెన్ బాబు, రాజశేఖర్, అక్కులు, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - బాపట్ల : అభివృద్ధి కార్యక్రమాలకు అధికారులు భూసేకరణ వేగంగా చేయాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. భూ సేకరణ ప్రక్రియపై అనుబంధ శాఖల అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్ వీక్షణ సమావేశం నిర్వహించారు. నిజాంపట్నం మండలంలో రాడార్ కేంద్రానికి 1.50 ఎకరాల భూమి కేటాయించాలని కలెక్టర్ చెప్పారు.నిడ్ క్యాప్ ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తి చేయడానికి బయోమాస్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు మార్టూరులో 100 ఎకరాల భూమి కేటాయించాలని అధికారులను ఆదేశించారు. బాపట్ల జిల్లా కేంద్రంలో హెలీ ప్యాడ్ ఏర్పాటు చేయడానికి 10 ఎకరాల భూమి కేటాయించాలన్నారు.

'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ - 2025 గ్రాండ్ ఫినాలే'

- పోటీపడుతున్న 126 మంది విద్యార్థులు
- 12 రాష్ట్రాల నుంచి 18 టీమ్‌లు
- మడోసారి ఆతిథ్యం ఇస్తున్న 'క్విస్' కళాశాల

విశాలాంధ్ర- ఒంగోలు : కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ సెల్, అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ - 2025 ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఘనంగా ప్రారంభమైంది. 12 రాష్ట్రాల నుంచి 126 మంది ఈ హ్యాకథాన్‌లో పాల్గొంటున్నారని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి తెలియజేశారు. దేశవ్యాప్తంగా 60 నోడల్ సెంటర్లు ఉండగా అందులో క్విస్ ఒకటిగా ఎంపికైంది. క్విస్ కళాశాల మూడోసారి ఈ హ్యాకథాన్‌కి ఆతిథ్యం ఇస్తుంది. స్థానిక కళాశాలలో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నెల్లూరు విక్రమ్ సింహపురి యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి హ్యాకథాన్‌లు నిర్వహించడం ఎంతో ఉపయోగకరం అని అన్నారు. ఉద్యోగాలు వెతుక్కునే పరిస్థితి కాకుండా, ఉద్యోగాలు ఇచ్చే స్థితికి విద్యార్థులు వెళ్లేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ఇలాంటి హ్యాకథాన్ లు నిర్వహించడం వల్ల భారతదేశం కూడా ఎంతగానో ముందుకు వెళ్తుందని అభిప్రాయపడ్డారు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇలాంటి కార్యక్రమం జరగడం ఆనందంగా ఉందని, ఇంజనీరింగ్ విద్యను అభివ ృద్ధి చేయడం పట్ల క్విస్ తీసుకున్న అదుతేమైన నిర్ణయాల వల్లే ఇలాంటి అద్భుతమైన అవకాశాలు క్విస్ కళాశాలకు దక్కుతున్నాయని ఆయన అన్నారు. అనంతరం మాట్లాడిన శ్రీ నిడమానూరి ఎడ్యుకేషనల్ ఇన్ స్టిట్యూట్ వైస్ ప్రెసిడెంట్ బాచిన చెంచు ప్రసాద్ వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం దేశాభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తుందని అన్నారు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాల మూడోసారి ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ఎంతో గర్వకారణం అని అన్నారు. తమ కళాశాలలో కూడా విద్యార్థులు అదుతేమైన ప్రాజెక్ట్ లు చేస్తున్నారని అన్నారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ అనేది విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. అనంతరం ఏఐసీటీఈ ఛైర్మన్ ప్రొఫెసర్ టీజీ సీతారామ్ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ని వర్చువల్‌గా ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ఏఐసీటీఈ నోడల్ సెంటర్ ఇంఛార్జ్ డాక్టర్ శృతి భార్గవ ఛౌబె, టీసీఎస్ సీనియర్ కన్సల్టెంట్ ప్రతాప్ కొల్లా పర్యవేక్షించారు.

12 రాష్ట్రాల నుంచి 126 మంది పోటీదారులు :

స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2025 గ్రాండ్ ఫినాలెలో క్విస్ నోడల్ సెంటర్‌కి నాలుగు ప్రాబ్లమ్ స్టేట్ మెంట్స్ ఇచ్చినట్లు కన్వీనర్ డాక్టర్ డి.బుజ్జిబాబు తెలియజేశారు. ఇండియన్ హెరిటేజ్ అండ్ కల్చర్, మెడ్, హెల్త్, బయోటెక్, స్టూడెంట్ ఇన్నోవేషన్ ఆన్ మిస్ లీనియస్, ఎనర్జీ రెన్యూవల్ అండ్ కన్జర్వేటివ్ సిస్టమ్, సస్టైనబులిటీ అంశాలపై 126 మంది పోటీ పడుతున్నట్లు తెలియజేశారు. 12 రాష్ట్రాల విద్యార్థులకు క్విస్ కళాశాల ఆతిథ్యం ఇచ్చినట్లు చెప్పారు. వాళ్లంతా 36 గంటల పాటు పోటీలో పాల్గొంటారని అన్నారు. వివిధ విభాగాలకు చెందిన 14 మంది జ్యూరీ సభ్యులుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. పోటీల్లో గెలపొందిన వారికి మంగళవారం జరిగే ముగింపు కార్యక్రమంలో బహుమతులు అందజేస్తారని చెప్పారు. పోటీదారుల కోసం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. కార్య క్రమంలో క్విస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు, వివిధ విభాగాల డీన్‌లు, హెచ్ వోడీలు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

సమష్టిగా పనిచేస్తే ఉత్తమ ఫలితాలు

మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి

విశాలాంధ్ర -ఒంగోలు : సమిష్టిగా సమన్వయంతో పని చేస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. బంగారు పథకాన్ని సాధించడం ద్వారా ఎర్రగొండపాలెం యాస్పిరేషనల్ బ్లాక్ సాధించిన విజయమే దీనికి నిదర్శనమని మంత్రి తెలిపారు. ఈ విజయంలో భాగస్వాములైన ప్రభుత్వ సిబ్బందికి అభినందన కార్యక్రమాన్ని జిల్లా ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మంత్రి పాల్గొన్నారు. మంత్రితోపాటు కలెక్టర్ పి.రాజాబాబు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు, ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎర్రగొండపాలెం మండల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరు జిల్లా మొత్తానికీ స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. వీరి అనుభవాలతో జిల్లా మొత్తాన్నీ ఇదేవిధంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి

కలెక్టర్ రాజాబాబు

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో వచ్చిన అర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత గడువులోగా నాణ్యతతో పరిష్కారం చూపాలని కలెక్టర్ పి.రాజాబాబు, అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో కలెక్టర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్ రెడ్డి, కుమార్, జాన్సన్, శ్రీమతి కళావతి, శ్రీమతి విజయజ్యోతి లతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో వచ్చిన ర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత గడువులోగా నాణ్యతతో పరిష్కారం చూపాలన్నారు. ఇందులో ఎలాంటి అలస్వతం ఉండరాదన్నారు. ఎలాంటి పెండింగ్ ఉంచుకుండా అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతిరోజు మానిటర్ చేస్తూ అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికారుల వద్దకు వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించడమే కాక, వారి సమస్యను సావధానంగా విని నిబంధనల మేరకు సానుకూల విధానంలో పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో 352 వినతులు వచ్చాయి.

విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర-వెలిగండ్ల : అక్రమంగా విద్యుత్ సౌర్యానికి పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని చట్టరీత్యా విద్యుత్ చౌర్యం నేరమని సూపర్నెంట్ ఇంజనీర్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలో విద్యుత్ శాఖ అధికారులు 28 బృందాలుగా ఏర్పడి విద్యుత్ సౌర్యానికి పాల్పడుతున్న వారి నుండి 2,37,500 అపరాధ రుసుం విధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12 మంది అధికారులు 68 మంది సిబ్బందితో 28 బృందాలుగా ఏర్పడి మీటర్ ఉండి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న ఇద్దరికీ 20,000 లోడు కంటే అధికంగా వాడుతున్న 17 మందికి 1,25,000, మీటర్ లేకుండా డైరెక్ట్‌గా వాడుతున్న వారికి 12,500 ఇతర సర్వీసులు కింద వాడుతున్న వారికి 80000 అపరాధ రుసుముగా విధించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ క్రమంలో ఎవరైనా విద్యుత్ చౌర్యానికి పాల్పడినట్లయితే క్రింది నెంబర్లకు 9440812358, 9440812359. తెలియజేయవలెనని, విద్యుత్ చట్టం ప్రకారం ఎవరైనా ఇటువంటి చౌర్యానికి పాల్పడినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హైమావతి, ఉమావతి, పాములూరు డిఇ కృష్ణారెడ్డి, విజిలెన్స్ డిఈఈ వెంకటేశ్వర్లు, ఏఈ కోటయ్య, ఏఈబి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే 'దామచర్ల'

విశాలాంధ్ర - ఒంగోలు : ఒంగోలు టిడిపి కార్యాలయం నందు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు నిర్వహించారు. ప్రజల సమస్యలు తెలుసుకొని అధికారులతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఒంగోలు నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించబడింది. నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలు, వినతులను ఎమ్మెల్యేకి తెలియజేశారు. పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, రుణాల మంజూరు, వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు, గ్రామాభివృద్ధికి సంబంధించి ఎదురవుతున్న ఇబ్బందులపై వచ్చిన విజ్ఞప్తులను ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించి వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులను పిలిచి ప్రత్యక్షంగా ఆదేశాలు జారీ చేసి, ప్రజలకు త్వరితగతిన పరిష్కారం అందేలా చర్యలు తీసుకున్నారు.

వైసీపీ కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-జరుగుమల్లి : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 18 మెడికల్ కాలేజీలు తీసుకువచ్చారని జరుగుమల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు అన్నారు.జరుగుమల్లిలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేస్తుందని ప్రభుత్వ కాలేజీల్లో ప్రైవేటు చేయడం దుర్మార్గ చర్య అన్నారు.ప్రజా సంక్షేమం కోసం పనిచేయని కూటమి ప్రభుత్వం తీరును ఎండగడుతూ రాష్ట్ర ప్రజలంతా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని కూటమి ప్రభుత్వ అవినీతిపై పోరాటం చేయాలనరు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాన్ని సందర్శించిన శ్రీనివాసరావు

విశాలాంధ్ర-జరుగుమల్లి : మండల పరిధిలోని కే బిట్రగుంట గ్రామంలోని గ్రామ సచివాలయాన్ని జిఎస్ డబ్ల్యూఎస్ శ్రీనివాసరావు సందర్శించారు.¬ ఆయన సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహించాలన్నారు.ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలాగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులపై ప్రజలకు నమ్మకం కలిగేలా ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు.సచివాలయానికి వచ్చే ప్రజల సమస్యలను త్వరితన పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

ఆర్అండ్‌బి శాఖ నిర్లక్ష్యం..వాహనదారులకు ఇక్కట్లు

- రెండు గ్రామాలకు ఒకే దూరం బోర్డు...
- 10కి.మీ దూరం తేడా..

విశాలాంధ్ర-కనిగిరి : ప్రకాశం జిల్లాలో కనిగిరి పట్టణానికి ఒక కిలో మీటర్ దూరంలో రోడ్డుమీద నెలకొల్పిన బోర్డు రహదారుల భవనాల శాఖ నిర్లక్షాన్ని పూర్తిగా తెలియజేస్తోంది. కొన్ని లక్షలు ఖర్చుపెట్టి ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని గ్రామాల పేర్లు వాటి దూరము తెలియజేస్తూ బోర్డులు ఏర్పాటు చేస్తుంటారు. బోర్డులు ఏర్పాటు చేయడం ప్రయాణికులకు ఉపయోగకరంగా ఉన్నప్పటికీ వారి నిర్లక్ష్యం వలన ప్రయాణికులకు ఇబ్బంది కలిగిన సందర్భాలు జరుగుతూనే ఉన్నాయి. అలాంటి సంఘటన ఒకటి కనిగిరికి ఒక కిలోమీటర్ దూరంలో ఏర్పాటు చేసిన బోర్డు వలన ఒక ప్రయాణికుడు ఇబ్బంది పడినట్లు 'విశాలాంధ్ర' కనిగిరి రిపోర్టర్‌కు ఫోను ద్వారా తెల్పడం జరిగింది. ఫోను చేసిన వ్యక్తి వివరాలు ఈ విధంగా తెలిపారు. తలకొండపాడు నుండి తన మోటో బైక్ మీద బయలుదేరిన ప్రయాణికుడు కంచర్ల వారి పల్లి లింగారెడ్డిపల్లి మాచవరం కనిగిరి మీదుగా డీజీ పేట పోవుటకు పెట్రోలు సరిపోతుందా లేదా చెక్ చేసుకోగా అతను నిలబడిన చోట బోర్డు మీద డీజి పేట 36 కి.మీ దూరం ఉన్నట్లు బోర్డు చూసి అతని వాహనంలో 40 కి.మీ ప్రయాణం చేసే పెట్రోల్ ఉన్నట్టు నిర్ధారించుకొని డిజి పేటకు బయలుదేరాడు. బయలుదేరిన ప్రయాణికుడు 38 కి.మీ దూరం ప్రయాణం చేయగా అక్కడ బైక్ ఆగిపోవడం జరిగిందని, ఎదురుగా వస్తున్న వ్యక్తికి డీజీ పేట ఎన్ని కిలోమీటర్లు ఉంటుందని అడగగా ఇంకా ఎనిమిది కిలోమీటర్లు ప్రయాణం చేయవలసి వస్తుందని సమాధానం రావడంతో ఆశ్చర్య పోవడం అతని వంతయింది. రహదారుల భవనాల శాఖ కనిగిరి వద్ద ఏర్పాటుచేసిన బోర్డులో డీజీ పేట 36 కిమీ. అని బోర్డు పెట్టారు కదా. ఇంకా 10 కిలోమీటర్లు ప్రయాణం చేస్తే గాని డిజిపేట రానప్పుడు బోర్డులో పొందుపరిచిన కిమీ దూరం తప్పని ప్రయాణికుడు నిర్ధారించుకున్నాడు. ఆ బోర్డులో సి ఎస్ పురం 36 కిమీ డీజీ పేట 36 కిమీ రాయటం తప్పని తెలుసుకొని డిజీ పేట 46 కిమీ సిఎస్ పురం 36కి మీ అని బోర్డులో తెలియ చేయాలి. కానీ బోర్డు మీద రాసిన తప్పిదం వల్ల ఇబ్బంది పడినట్టు తెలిపారు. వారి నిర్లక్ష్యానికి నాకు జరిగిన సేవా లోపమునకు వినియోగదారులు కోర్టులో కేసు నమోదు చెయ్యవచ్చునా అని సలహా అడిగారు. వెంటనే వారు తెలిపిన బోర్డు ఉన్న ప్రదేశానికి వెళ్లి చూడగా వారు తెలిపినట్లు బోర్డులో పొందుపరిచి ఉన్నది. ఇప్పటికైనా ఆ బోర్డును వెంటనే మార్పించవలసిన అవసరం ఉందని ప్రయాణికులు కోరుతున్నారు. బోర్డు మార్చకపోతే మరి కొంతమంది ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నాయని ప్రయాణికుడు తెలిపారు.

మీకోసం ఫిర్యాదులపై అలసత్వం వద్దు

ఎస్పీ హర్షవర్ధన్

విశాలాంధ్ర -ఒంగోలు : ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కరించేందుకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ హర్షవర్ధన్ మరియు పోలీస్ అధికారులు "ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (మీకోసం)" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో వారి లిఖితపూర్వక అర్జీలతో వారి సమస్యలను ధైర్యంగా జిల్లా ఎస్పీ మరియు పోలీస్ అధికారులకు విన్నవించారు. పోలీసులు ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి, వారి ఫిర్యాదుల పూర్వాపరాలను తెలుసుకుని, వాటిని చట్టపరంగా త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అందిన ఆయా ఫిర్యాదులపై ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి ఆ ఫిర్యాదులపై తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోని భాధితులకు న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ వి.వి.రమణకుమార్, పిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, సింగరాయకొండ సీఐ .హాజరత్తయ్య, దర్శి సీఐ వై.రామారావు, మార్కాపురం సీఐ సుబ్బారావు, కొండెపి సీఐ సోమశేఖర్, సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్దన్ రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు అండగా స్నేహహస్తం ట్రస్ట్

కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో భోజన వసతి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగులు, వారి బంధువులు, పేదవారికి ఉచిత భోజన వసతి కల్పించారు. ట్రస్ట్ సభ్యులు స్వయంగా భోజనం పంపిణీ చేస్తూ, ప్రేమ-పరమార్థంతో ఆదుకోవాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కన్వీనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ "పేదవారికి ఆహారం సమకూర్చడం చాలా ఆనందం అనిపిస్తోంది. మానవసేవే మాధవసేవ అన్న భావనతో మనం చేసిన చిన్న సహాయం కూడా ఎన్నో కుటుంబాల్లో ఆశ నింపగలదు. ఈ ప్రయత్నం నిరంతరంగా కొనసాగుతూ మరెందరికో ఉపశమనం కలిగించాలని కోరుకుంటున్నాం" అని అన్నారు. ఆసుపత్రిలో చేరిన అనేక మంది రోగులు, వారి బంధువులు, అలాగే ఆహార వసతి లేక ఇబ్బందిపడే పేదవారు ఈ సేవలతో ఆనందం వ్యక్తం చేశారు. స్థానికులు ట్రస్ట్ చర్యను ప్రశంసిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని నిలబెడతాయని వ్యాఖ్యానించారు. ట్రస్ట్ సభ్యులు భవిష్యత్తులోనూ పేదలకు భోజన వసతి, వైద్య సహాయం, విద్యారంగంలోనూ సాయము అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది, స్నేహహస్తం సభ్యులు గౌస్, కాసింపీరా, కిషోర్ బాబు, మెర్లిన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రానైట్ అక్రమ వసూళ్లను అరికట్టాలి

విశాలాంధ్ర- చీమకుర్తి: ఉమ్మడి ప్రకాశం జిల్లాలో చీమకుర్తి, కనిగిరి, మార్టూరు, బల్లికురవ, తదితర మండలాల్లో గ్రానైట్ క్వారీలు, పాలిష్ ఇన్ ఫ్యాక్టరీలు, కంకర మిల్లులు, ఫ్యాక్టరీ నుండి రాయల్టీ వసూలు చేయడానికి 10-9-2025న టెండర్ దక్కించుకున్నారు. అయితే ఇటీవల నాలుగు నెలల నుంచి అన్ని వేబిల్లులు సక్రమంగా ఉన్న లారీలు గుంటూరులోకి ప్రవేశించగానే పెనాల్టీలు విధిస్తున్నారు. ఎటువంటి బేబీలు లేకుండా ప్రయాణిస్తున్నటువంటి లారీలను ఆపి 22 వేల పెనాల్టీని విధిస్తున్నారు. అక్రమ మైనింగ్ టోకెన్లు ఫోన్ ద్వారా ఇస్తున్నారు. ఇలాంటి వెలుగులోకి రాగానే జూలై 25న సేల్స్ టాక్స్ అధికారులు ఒకరోజు 14 లారీలను ఒకరోజు 17 లారీలను ఆపి అపరాధ రుసుం వసూలు చేశారు. నెల్లూరు జిల్లాలో లారీలు ఆపి అపరాదు రుసుం విధించి ఆ రుసుముని ఫోన్పే ద్వారా ఏం అర్ స్కానర్‌కు కట్టించుకొని ఎటువంటి రసీదు ఇవ్వడం లేదు. రామాయపట్నం వెళుతున్న కంకర్ లారీలు నాపి పెనాల్టీ కట్టాలని బెదిరిస్తున్నారు. ఇదేమని అడగగా మా సార్‌కు ఫోన్ చేసుకోవాలని ఫోన్ నెంబర్ ఇస్తున్నారు. ఆ ఫోన్ నెంబర్‌కి ఫోన్ చేసి ఉంచు లారీలను తనిఖీ చేసేటటువంటి హక్కు మాకు ఉందని ఆపి ఏఎంఆర్ సంస్థకు ఫోన్ పే ద్వారా చెల్లించాలని ఎటువంటి రసీదు ఇవ్వమని, ఇదేమని బెదిరిస్తే లారీలు ఎలా తిరుగుతాయో చూస్తామని బెదిరిస్తున్నారు. అదీ కాక గృహ నిర్మాణాలు కావలసిన కంకర్ను,మట్టిని, బెండడిరాళ్లను,తోలినట్లయితే వాటి కూడా సీనరైస్ కట్టించుకొని ఎటువంటి రసీదు ఇవ్వకుండా పంపుతున్నారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న ఏం అర్ సంస్థపై చర్యలు తీసుకోవాలని రాయల్టీ వేటికి కట్టాలో వేటి కట్టకూడదు ప్రభుత్వం నిబంధనలు ప్రజలకు అవగాహన కలిగించాలని, ప్రభుత్వానికి వస్తున్న ఆదాయాన్ని గండి కొడుతున్న ఏఎంఆర్ సంస్థపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేస్తూ బిజెపి ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాసరావు ఈరోజు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

చందోలు జెడ్పీహెచ్ఎస్‌ను సందర్శించిన ఏఎంవో

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం జిల్లా ఏఎంఓ బి.మోజేష్ సందర్శించారు. ఎస్ఎల్ఎస్ బేస్‌లైన్ సర్వేలో భాగంగా మొదటి నుండి ఐదవ తరగతి వరకు విద్యార్థుల విద్యా సామర్థ్యాలను ఆయన సమగ్రంగా పరిశీలించి, చదువు-రాయడం, ప్రాథమిక గణన వంటి నైపుణ్యాలను పరీక్షించారు. విద్యార్థుల స్థాయి, అభ్యాస పురోగతిపై అధ్యయనం చేసి పాఠశాల సిబ్బందికి అవసరమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కె. బుల్లెమ్మ ఆయనకు వివరాలు అందించారు.ఈ కార్యక్రమంలో సీఆర్పీలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

కొణిజేటి చేనేతపురి పాఠశాలకు కంప్యూటర్ విరాళం

విశాలాంధ్ర - వేటపాలెం : స్థానిక జడ్పీహెచ్ఎస్ కొణిజేటి చేనేతపురి పాఠశాలకు సోమవారం బుద్ధి శంకర్ బాబు, వారి సతీమణి ప్రియాంక హస్తినాపురం గుద్దండి చంద్రశేఖర్, వారి సతీమణి దేవి కుమారుడు వెంకటాద్రి చౌహాన్ సంయుక్తంగా కంప్యూటర్‌ను బహూకరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ లక్ష్మయ్య, మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు డి వి ఆర్ నాగరాజు, పి బాబు, కోన షణ్ముఖి, శ్రీనివాస్, అరుణ, కరుణశ్రీ పాల్గొన్నారు. దాతలకు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

యువశక్తి వ్యాపారాల వైపు దృష్టి సారించాలి

మాజీ ఐఏఎస్ విజయకుమార్

విశాలాంధ్ర - బాపట్ల : ప్రపంచంలో అత్యంత యువశక్తి ఉన్న దేశం భారతదేశం అని దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి బయట పెట్టగలిగే శక్తి యువ శక్తికే ఉందని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆఫ్ ఇండియా మాజీ ఐఏఎస్ విజయకుమార్ పేర్కొన్నారు. బాపట్ల పట్టణంలోని సాయి కన్వెన్షన్ హాల్లో సోమవారం రాత్రి విజయ్ పిలుపు యువత భవితకు మలుపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విజయకుమార్ మాట్లాడుతూ భారతదేశంలో 37 కోట్లకు పైగా యువత ఉన్నారని యువశక్తి దేశ నిర్మాణంలో సరైన విధానంలో వినియోగించుకోవడంలేదని ఆయన పేర్కొన్నారు. దేశంలో 83 శాతం విద్యార్థులు ఇంజనీరింగ్ చదువు పూర్తి చేసి ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంద న్నారు. అదేవిధంగా వివిధ కోర్సుల్లో ప్రావీణ్యం పొందిన యువత 90 శాతం మంది వారు చదువుకున్న చదువుకు ఉద్యోగాలు లేక స్విగ్గి జొమాటో పలు విధాలైన పార్ట్ టైం ఉద్యోగాలు చేస్తుండటం బాధాకరం అన్నారు. ఎన్నికల ముందు రాజకీయ పార్టీలు ఇచ్చే హామీలు ఎన్నికలు అధికారం చేపట్టిన తర్వాత నెరవేర్చడంలో మీనమేషాలు వేస్తున్నారన్నారు. దేశంలో రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు ఇదే విధానం పాటించటం పరిపాటిగా మారిందన్నారు. ఎన్నికల్లో యువతను ఆకట్టుకునేందుకు ఉద్యోగాలు ఇస్తామని వ్యాపారాలు పెట్టుకున్నందుకు రుణాలు ఇస్తామని అమలు కాని హామీలు ఇస్తారని అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా కాలయాపన చేస్తారని విమర్శించారు. అధికారంలో ఉండే ప్రభుత్వాలు ప్రచారాలు చేసుకోవడానికి సమయం సరిపోతుందని ఇచ్చిన హామీలు అమలుపై దృష్టి సాధించటం లేదన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారని అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్న ఇప్పటికీ ఉద్యోగాలు ఏమైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. 23 లక్షల కోట్ల ఎంవోయూలు చేశామని చెబుతున్న ప్రస్తుత ప్రభుత్వం అందులో వాస్తవం ఎంత ఏమి చేయబోతున్నారో రాష్ట్ర ప్రజలకు అర్థం కాని పరిస్థితి నెలకొంది అన్నారు. పరిపాలన మరచి ఎక్కడో చోటకు వెళ్ళి రెడీ యాక్షన్ అంటూ ఫోటోలు దిగుతూ ప్రచార ఆర్భాటాలతో కూటమి ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులు పోటీపడుతున్నారన్నారు . ఉద్యోగాలు ఉపాధి లేక దేశంలో అప్పులు పెరిగిపోతున్నాయని తెలిపారు. పేదలు మరింత పేదలుగా ధనికులు మరింత ధనికులుగా పెరుగుతున్న నేటి తరుణంలో దేశం ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటుందని విజయకుమార్ పేర్కొన్నారు. యువతకు చనిపోయే మార్గాన్ని కూడా అన్వేషిస్తున్నారని ఉగ్రవాదం నక్సలిజం మావోయిస్టు లుగా మారటానికి కారణం ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకపోవడమే అని తెలిపారు. యువత శక్తి దేశానికి చాలా అవసరం అని ప్రతి ఒక్కరూ వ్యాపార రంగాల్లో ఉండేలా ప్రణాళికతో ముందుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామారావు, మోదుగుల శంకర్ రెడ్డి, సన్నీ పవన్, ఆనందరావు, మనోజ్, రమేష్ తదితరులు ఉన్నారు.

అర్జీల పరిష్కారంపై చిత్తశుద్ధితో పనిచేయాలి

కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజా సమస్యల పరిష్కారం కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లా నలుమూలల నుండి వచ్చే ప్రజల సమస్యల పరిష్కార అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి వాటికి పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ప్రజా సమస్యల అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు ఆన్లైన్లో పంపించినప్పటికీ వాటిని కొంతమంది అధికారులు చూడటం లేదని, అట్లు చూడని వారిపై చర్యలు తీసుకోబడతాయన్నారు.జిల్లా,మండలం,కార్యాలయలవారీగా ప్రజా సమస్యల అర్జీలపై ఆయన ఆరా తీశారు. మార్టూరు మండలంలో ఎక్కువగా అర్జీలు రావటానికి గల కారణాలపై ఆయన ఆరా తీశారు. అర్జీలను ఫ్రీ ఆడిట్ చేయుటలో కొన్ని మండలాల పనితీరు సరిగా లేదని,వాటికి సంబంధించిన జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు.ముఖ్య ప్రముఖుల నుండి వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించాలన్నారు. అర్జీల ఆడిటింగ్ విషయంలో అర్జీదారునికి అవగాహన కల్పించే విధంగా,అదే సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలపై,కార్యాలయాల పనితీరుపై ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అనేక అంశాలు జోడిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ విషయంలో అధికారులు జాగ్రత్త వహించాలని, అధికారులు వారి శాఖ నిర్వహించే పనులపై సమగ్ర సమాచారాన్ని కలిగి ఉండాలని,ప్రభుత్వం అడిగే ప్రశ్నలకు స్పందించని అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేసి అన్ని విషయాలలో జిల్లాను మూడో స్థానంలో, అంతకంటేపై స్థాయిలో ఉంచే విధంగా పనిచేయాలని,అట్లు జరిగన పక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోబడునని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ,పిడి డిఆర్డిఏ లవన్న,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చీరాల తరలిన సీపీఐ నేతలు

విశాలాంధ్ర - సంతమాగులూరు : చీరాలలో జరిగిన సీపీఐ పార్టీ జిల్లా జనరల్ బాడీ, కౌన్సిల్ సమావేశాలకు సంతమాగులూరు మండల సమితి కార్యదర్శి షేక్.ఖాదర్ బాషా ఆధ్వర్యంలో నేతలు సోమవారం ప్రత్యేక వాహనంలో తరలివెళ్లారు. ఈ సమావేశాలను బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ హాజరైనట్లు పేర్కొన్నారు. బాపట్ల జిల్లాకు ఇన్‌ఛార్జ్ హోదాలో భవిష్యత్తు కార్యచరణ, ప్రజా సమస్యలపై తలపెట్టాల్సిన పోరాటాలపై నూతన కార్య వర్గానికి, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా సంతమాగులూరు మండల సమితి ద్వారా తమ బాధ్యతలను సమష్టిగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని ఖాదర్ బాషా చెప్పారు. జిల్లా ఏఐటీయూసీ సభ్యులు షేక్. ముస్తఫా, జిల్లా మహిళా కోకన్వీనర్ మేకల వెంకాయమ్మ, సీపీఐ మండల సహాయ కార్యదర్శి మేకల రమణయ్య, సీనియర్ నాయకులు షేక్.షంషూన్ బి, షేక్. మౌలాలీ, చీదర్ల కొండయ్య, కార్యకర్తలు అంజమ్మ, సాలేశ్వరి, హుస్సేనమ్మ, ఆనందరావు పాల్గొన్నారు.

చర్చి నిర్మాణానికి షాలెంరాజు ఐదు లక్షల విరాళం

విశాలాంధ్ర - రేపల్లె : క్రీస్తు బోధనలు మానవాళికి మరింత చేరువై నిజదేవుని గ్రహించుకునే అవకాశం ప్రజలకు కలగాలని గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ కైతేపల్లి షాలెంరాజు తెలియజేశారు, సోమవారం రేపల్లె మండలంలోని చెన్నుపల్లివారిపాలెంలో నూతనంగా నిర్మించిన బేతేలు ప్రార్థన మందిరం ప్రతిష్ట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా షాలెం రాజు మాట్లాడుతూ రేపల్లె పరిసర ప్రాంతాల్లో బేతేలు ప్రార్థన మందిరం ద్వారా ప్రజలు నిజ దేవుడ్ని తెలుసుకునే విధంగా సువార్త అందించబడుతుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా చర్చి నిర్మాణం కోసం ఐదు లక్షల రెండు రూపాయిలు విరాళంగా అందజేశారు, కార్యక్రమంలో పాస్టర్ ముత్తిరెడ్డి ఎలీషా,వివిధ సంఘాల పాస్టర్లు, గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు, సంఘ పెద్దలు, సంఘస్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని:ఎంపీడీవో

విశాలాంధ్ర - సంతమాగులూరు : మండలంలోని అన్ని పంచాయతీల్లో జరుగుతున్న పీజీఆర్ఎస్, హౌసింగ్ నమోదు, ఇంటి పన్ను ఇతరత్రా అభివృద్ధి పనులపై నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో జ్యోతిర్మయి దిశానిర్దేశం చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో శివరామకృష్ణ ప్రసాద్ అధ్యక్షతన కార్యదర్శులు, ఇంజనీర్ సహాయకులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇంటి పన్ను వసూళ్ల విషయంలో గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ ప్రధాని ఆవాస్ యోజన పథకం ద్వారా ఇళ్ల స్థలాలు ఉన్నవారు ఆన్లైన్ నందు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సీహెచ్‌సీలో ఏఆర్టీ సెంటర్ ఏర్పాటు

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు వైద్య సేవల కోసం ఏఆర్టీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ అంకినీడు ప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏఆర్టి సెంటర్ ఏర్పాటు కోసం అవసరమైన వసతులను పరిశీలన చేశారు. వచ్చే జనవరిలో ఎఆర్టి సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు వైద్య సేవలు మందుల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా అద్దంకిలో సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. అద్దంకి వైద్యాధికారిణి డాక్టర్ వాహిలా చౌదరి పాల్గొన్నారు

సెంట్రల్ జోన్ ఛాంపియన్
సెయింట్ ఆన్స్ మహిళా వాలీబాల్ జట్టు

విశాలాంధ్ర - చీరాల టౌన్ : జె.ఎన్.టి.యు కె సెంట్రల్ జోన్ ఉమెన్స్ వాలీబాల్ పోటీల్లో సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాల మహిళా వాలీబాల్ జట్టు అద్భుత ప్రతిభతో విన్నర్స్‌గా నిలిచింది. ఈ విజయాన్ని కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, శ్రీమంతుల లక్ష్మణరావు సోమవారం ప్రకటించారు. ఆర్ కె ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన ఫైనల్స్‌లో సెయింట్ మేరిస్ ఇంజినీరింగ్ కళాశాల, గుంటూరు జట్టును ఓడించి విజయం సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగదీశ్ బాబు తెలిపారు. జట్టు విజయానికి వ్యాయామ అధ్యాపకుడు అన్నం శ్రీనివాసరావు కీలకంగా వ్యవహరించారన్నారు ఎంసిఏ విభాగం నుండి సి.హెచ్. సుష్మ, డి. నిషిత, కె. ఉమా మహేశ్వరి, వై. భూమిక, ఎంబిఏ విభాగం నుండి కె. పూజిత, ఎంటెక్ నుండి కె. అనిత, సివిల్ నుండి కె. హారిక, సైబర్ సెక్యూరిటీ నుండి వి. మానస, ఐఓటి నుండి బి. ప్రవిల్లికలు పోటీల్లో పాల్గొని విజయంలో తమ వంతు పాత్ర పోషించారు. ఈ విజయంపై విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు జట్టుకు అభినందనలు తెలియజేశారు.

ధాన్యం కొనుగోళ్లలో వివక్షత మానుకోవాలి

వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వరికూటి అశోక్ బాబు

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె, వేమూరు నియోజకవర్గ పరిధిలో రైతులు పండించిన ధాన్యముకు ప్రభుత్వం ప్రకటించిన రైతులకు మద్దతు ధర లభించడం లేదని సత్వరమే రైతులకు న్యాయం చేయాలని రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి అశోక్ బాబు అన్నారు. సోమవారం రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మిని కలిసి వినతి పత్రాన్ని అశోక్ బాబు, రైతులు కార్యకర్తలు అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గంలో జరుగుతున్న కొద్దిపాటి ధాన్యం కొనుగోలు సైతం నత్తనడక సాగుతున్నాయి. గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను టెక్నికల్ అసిస్టెంట్,డివిజనల్ అసిస్టెంట్లుగా నియమించటం వలన తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ధాన్యము కొనుగోలు చేస్తూ రైతులపట్ల వివక్షత చూపుతున్నారన్నారని విమర్శించారు.ప్రభుత్వం నిర్ణయించిన ధాన్యం తేమ 17 శాతంగా ఉన్నందున కొనుగోళ్లలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, దానిని 22 శాతంగా పెంచాలని,దళారుల వ్యవస్థను కూడా అధికారులు కట్టడి చేయాలని అశోక్ బాబు ఆర్డీవో రామలక్ష్మి కోరారు. అదే విధముగా సకాలంలో రైతుకు యూరియా అందకపోవటం వలన మరియు తుఫాన్ల వలన కురిసిన వర్షాలకు కారణంగా దిగుబడి తగ్గినందున ధాన్యం కొనుగోలు నిబంధనలను సరళం చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వమే రైతుల వద్ద నుండి తడిచిన ధాన్యాన్ని కూడా కొనుగోలు జరపాలని,కొనుగోళ్లలో వివక్షత చూపించకుండా ప్రభుత్వ అధికారులు సారథ్యంలో కొనుగోలు కేంద్రాలను నిర్వహించి రైతును ఆదుకోవాలి అశోక్ బాబు గారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి గాదె శివరామకృష్ణ రెడ్డి,భట్టిప్రోలు మండలం కన్వీనర్ పడమటి శ్రీనివాసరావు, పల్లికోన గ్రామ సర్పంచ్ బొల్లేదు ప్రతాప్,పెద్దిశెట్టి రాంబాబు, బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి సయ్యద్ సిరాజుద్దీన్, నాయకులు జల్లి జోషీకాంత్,జంగం వాసు,మోర్ల కోటయ్య,చిలకా రత్నబాబు, నూతక్కి జశ్వంత్ రాజ్,చిలుమూరి ప్రశాంత్,పడమటి శ్రీనివాస్ (వాసు),వేల్పూరి నాగేశ్వరరావు,పంతగాని నాంచారయ్య, రైతులు ఉన్నారు.

విద్యుత్,విత్తన చట్టాలు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం

విశాలాంధ్ర - మార్టూరు : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 విద్యుత్ విత్తన చట్టాలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఉమ్మడిగా ఉద్యమించడం ద్వారా అడ్డుకుందామని కార్మిక,కర్షక రైతు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మండల రైతు సంఘం సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం మార్టూరులోనిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడారు. నూతన విద్యుత్ చట్టం వలన కార్పొరేట్ శక్తులకు ప్రయోజనాలు చేకూరుతాయి తప్ప ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. ప్రస్తుతం చిన్న, సన్న కారు రైతులు గృహ అవసరాలకు ఇస్తున్న రాయితీలు ఇకముందు ఉండబోవని ప్రజలకు అదనపు భారంగా మారుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా స్థానిక జాతీయ రహదారిపై ప్రదర్శన నిర్వహించి స్టేట్ బ్యాంక్ సెంటర్లో నూతన విద్యుత్ విత్తన చట్టాల ప్రతులను నాయకులుదహనం చేశారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు కందిమళ్ల రామకోటేశ్వరరావు, మండల కార్యదర్శి వీరవల్లి కృష్ణమూర్తి, సిఐటియు నాయకులు బత్తుల హనుమంతరావు, వై రాంబాబు, బి సూరిబాబు, మోహనరావు,శేషాద్రి, వీర రాఘవ రాజు తదితరులు పాల్గొన్నారు.

శక్తి యాప్‌పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - జెపంగులూరు : మండలంలోని ముప్పవరం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థిని విద్యార్థుల కోసం జె పంగులూరు పోలీస్ స్టేషన్ ఎస్సై బి వినోద్‌బాబు చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ కె సుబ్బారావు శక్తి యాప్అత్యవసర సమయంలో మహిళలకు తక్షణ సహాయం పొందేందుకు ఎంతగానో ఉపయోగపడు తుందని ఎవరైనా ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు అరికట్టే విధంగా యాప్ ఉపయోగ పడుతుందని వివరించారు. గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ గురించి తెలియజేస్తూ అలా మనల్ని ఎవరైనా ఇబ్బంది పెడితే వెంటనే మన తల్లిదండ్రులకు మీరు చదువుకునే పాఠశాల గురువులకు చెప్పాలని, విద్యార్థులకు సోషల్ మీడియాలో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో వచ్చే ఫేక్ న్యూస్‌లతో అప్రమత్తంగా ఉండాలని హెల్ప్‌లైన్ నెంబర్లు 100, 112 మీకు సమస్య వచ్చినప్పుడు ఈ నంబర్లకు కాల్ చేస్తే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిభా పోటీల్లో బాలభారతి విద్యార్థుల సత్తా

విశాలాంధ్ర - సంతమాగులూరు : పుట్టావారిపాలెంలోని మన బాలభారతి ఇంగ్లీషు మీడియం హైస్కూలు విద్యార్థినులు రాష్ట్ర స్థాయిలో జరిగిన ప్రతిభా పరీక్షా పోటీల్లో సత్తా చాటారు. సోమవారం స్కూల్ అకడమిక్ డైరెక్టర్ ఒంటెద్దు అంజిరెడ్డి మీడియాకు వివరాలు తెలిపారు. గత నెల 22న ఈ-అభ్యాస్ అకాడమీ, హైదరాబాద్ వారి సౌజన్యంతో కొల్లాబొరేషన్ పద్ధతిలో ఒలంపియాడ్, ఐబీటీ ప్రోగ్రాం ద్వారా 'ఇంటర్ స్టేట్ ఒలంపియాడ్'లో 3వ ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. 'రామానుజన్ మ్యాథ్స్ మహోత్సవ్' పేరిట జరిగిన పరీక్షలో రాష్ట్ర వ్యాప్తంగా 1200మంది విద్యార్థులు పాల్గొన్నారనీ చెప్పారు. ఆ పరీక్షలో తమ పాఠశాల విద్యార్థినులు మూ రబోయిన లాస్యప్రియ(4వ తరగతి), బద్దూరి లీనార్చిత(7వ తరగతి), నల్లూరి శివ బాలాజీ(9వ తరగతి) స్టేట్ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారని పేర్కొన్నారు. ఇంతటి ఘనత సాధించడం పట్ల సంతోషంగా ఉందన్నారు. అలాగే పాఠశాల కరస్పాండెంట్ ముప్పాళ్ల వెంకటేశ్వరు (ఎస్సై), ఏవో పవన్ కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు బాలికలను ప్రత్యేకంగా అభినందించారు. కాంపిటీషన్ పోటీల్లో విద్యార్థులు పాల్గొనేందుకు తగిన శిక్షణ అందిస్తామని అంజిరెడ్డి తెలిపారు.

కోటి సంతకాలు యాప్ ప్రారంభం

విశాలాంధ్ర - వేటపాలెం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చీరాల ఇన్చార్జ్ కరణం వెంకటేష్ బాబు సోమవారం మొబైల్ ద్వారా కోటి సంతకాలు ఆన్లైన్ యాప్ ను ఆవిష్కరించారు. యాప్ ప్రవేశపెట్టడం వెనుక ఉన్న ఉద్దేశం, కార్యకర్తలకు కలిగే ప్రయోజనాలు ఆయన వివరించారు. ఈ యాప్ ద్వారా సంతకాల సేకరణ డిజిటల్ రూపంలో వేగంగా, పారదర్శకంగా జరుగుతుందని చెప్పారు. ఇంటింటికీ వెళ్లి వివరాలు నమోదుచేయాల్సిన అవసరం లేకుండా ప్రతి కార్యకర్త తమ స్థాయిలోనే సమాచారాన్ని అప్‌లోడ్ చేయవచ్చని తెలిపారు. ప్రజల అభిప్రాయాలు, సూచనలు కూడా ఈ యాప్ ద్వారా నేరుగా చేరేలా రూపొందించినట్టు వెల్లడించారు. డిజిటల్ ప్రచారం దిశగా పార్టీ ముందడుగు వేస్తున్నదని, చీరాల నియోజకవర్గంలో ఈ యాప్ విస్తృతంగా ఉపయోగించబడుతుందనే నమ్మకం వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలు ఈ యాప్ పార్టీ బలోపేతానికి దోహదం చేస్తుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

టీడీపీ ప్రజా ఉద్యమానికి ప్రతీక

విశాలాంధ్ర - యద్దనపూడి : తెలుగు ప్రజల ఆశయాలే టిడిపి పునాది అని టిడిపి గుర్తు గుడిసె-చక్రం-నాగలి, పసుపు జెండా, సైకిల్ అన్ని కలిపి తెలుగువారి జీవన విధానం, గ్రామీణ విలువలు, శ్రామికుల గొప్పతనాన్ని ప్రతిబింబిస్తాయని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు పేర్కొన్నారు. సోమవారం తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం, భావజాలం, చరిత్రపై మండల పార్టీ అధ్యక్షులకు స శిక్షణా శిబిరం టిడిపి జాతీయ కార్యాలయం మంగళగిరిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొని ప్రసంగించారు.

అగ్ని ప్రమాద బాధితులకు రెడ్‌క్రాస్ ఆదరణ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : అగ్ని ప్రమాద బాధితులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కర్లపాలెం కొంత ఆదరణ కలిగించినది. వారికి వంటసామగ్రి ,దుస్తులు అందించారు. సోమవారం మండలంలో పెదపులుగువారి పాలెంలో జరిగిన అగ్ని ప్రమాదస్తులకు పులుగు సులోచన కుటుంబానికి కర్లపాలెం రెడ్ క్రాస్ సొసైటీ వారు చేయూతనిచ్చారు. రెడ్ క్రాస్ తరపునుంచి వంట సామాగ్రి కిట్టును, బొంత సామ్యూల్ త్యాగరాజ్ సహకారంతో దుస్తులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీస్‌రావు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వంతో పాటు ఆపదలో ఉన్న వారికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు.ఈ సహాయాన్ని బాపట్ల జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ బి.నారాయణబట్టు సలహాపై అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ మందపాటి పరమానందకుమార్, కోశాధికారి బుర్ల రాజేష్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి, వైవి నారాయణ, శ్రీనివాసరెడ్డి, గ్రామ పెద్దలు సముద్రాల రెడ్డి, చలపతిరెడ్డి పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలను అరికట్టాలి

విశాలాంధ్ర - కారంచేడు : మార్కెట్లో రోజు రోజుకి నకిలీ విత్తనాల విక్రయాలు పెరిగిపోతున్నాయి.తాజాగా మండలంలోని కుంకుల మర్రు మరికొన్ని గ్రామాల్లో ఈ నకిలీ విత్తనాల భారిన పడి పలువురు రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. మొలక శాతం పూర్తిగా పడిపోవడంతో రైతులు రెండోసారి విత్తాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.దీంతో పంట ఖర్చులు భారీగా పెరిగి అప్పులు మోపలేని భారంగా మారాయని రూబెన్,షెడ్రిక్ అనే రైతులు సోమవారం కలెక్టరేట్లో తమకు నష్టం జరిగిందని ప్రజా వేదికలో అర్జీని అందజేసి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అబాకస్ పోటీల్లో ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - నిజాంపట్నం : గుంటూరు ఏటి అగ్రహారం లోని సెంట్రల్ పబ్లిక్ స్కూల్లో ఆదివారం విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో నిర్వహించిన జోనల్ స్థాయి అబాకస్ పోటీల్లో నిజాంపట్నం ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.అబాకస్ జోనల్ స్థాయిలో 45 పాఠశాలల నుండి 1050 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో నిజాంపట్నం ఆక్స్‌ఫర్ట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నుండి 8వ తరగతి విద్యార్థి తోటకూర గోపీచంద్ ప్రథమ బహుమతి పొంది రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించాడని అలాగే 8వ తరగతి విద్యార్థి బెల్లంకొండ జీవన్, 1వ తరగతి విద్యార్థి కర్రి వినయ్ లు ద్వితీయ బహుమతులు పొందారని తెలిపారు.ఈ సందర్భంగా బహుమతులు పొందిన విద్యార్థులకు స్కూల్ హెచ్ఎం నన్నూరయ్య, కరస్పాండెంట్ ప్రసాద్, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లో ఉన్న సామర్థ్యాలను వెలికితీసేందుకు స్కూల్ తరపున అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తామన్నారు.

సెమిక్రిస్మస్ కరపత్రాలను ఎమ్మెల్యే వేగేశన ఆవిష్కరణ

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని సంగుపాలెం క్రీస్తు నిరీక్షణ ప్రార్థన మందిరం, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి ఆధ్వర్యంలో డిసెంబర్ 13న నిర్వహించనున్న సెమీ క్రిస్మస్ వేడుకలకు సంబంధించిన కరపత్రాలను బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పాస్టర్ ఎజ్రా శాస్త్రి సొపాటి ఎమ్మెల్యే కు అధికారిక ఆహ్వాన పత్రాలను అందజేశారు. వ్యవస్థాపకులు, గ్రామస్తులు సమిష్టిగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఆధ్యాత్మికంగా అలరారనుందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు ఎల్.వెంకటపతి రాజు, నరసరాజు, దీనబాబు, బర్మా జాన్ బాబు, చెరుకూరి యాదయ్య పాల్గొన్నారు.

నూతన వ్యాపార షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పుట్టా ఆదిశేషా రెడ్డి కుటుంబ సభ్యుల ఏర్పాటు చేసుకున్న ఎస్అర్అండ్ ఎన్అర్ షాపింగ్ కాంప్లెక్స్‌ను మాజీ సైనికుల రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అసోసియేషన్ సభ్యులుతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు, బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు, జనరల్ సెక్రెటరీ షేక్ మొయినుద్దీన్, ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, జాయింట్ సెక్రెటరీ పీట సారథి, జిల్లా అసోసియేషన్ ట్రెజరర్ షేక్ నిజాముద్దీన్, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గారావు, జిల్లా అసోసియేషన్ కార్యవర్గ మహిళా సభ్యురాలు మాధవీలత,కే ఆంజనేయులు, భవనం మాధవ రెడ్డి, మిరియాల సుబ్బారావు, నాయకులు నాగరాజు, ఇమ్మడిశెట్టి విశ్వనాథ్, మరుబోయిన ప్రసాద్ రెడ్డి, నారాయణ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, డి వెంకటేశ్వర్లు, రుక్మదరరావు, బక్కా రామకృష్ణా రెడ్డి, రాయపూడి శ్రీనివాసరావు, పి రాధాకృష్ణమూర్తి, బసివిరెడ్డి, లంబూ రామకృష్ణ, అడే కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు నివాస స్థలాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర - చీరాల : దివ్యాంగులకు ప్రభుత్వం హామీ చేసినట్లుగా తక్షణమే సొంత ఇంటి నిర్మాణానికి అవసరమైన నివాస స్థలాలు మంజూరు చేయాలని దివ్యాంగుల పోరాట సమితి సభ్యులు డిమాండ్ చేశారు.మంగళవారం చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడుకు దివ్యంగుల సేవ సమితి ఆధ్వర్యంలో 30 మంది దివ్యాంగులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల జీవనోపాధి,ఆర్థిక పరిస్థితులు కష్టతరంగా ఉన్న నేపథ్యంలో స్వంత నివాస స్థలం వారికి అత్యావశ్యకమని పేర్కొన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ స్థలాలు, గృహాల పథకాలలో ఇంకా అనేక మంది దివ్యాంగులు ప్రయోజనం పొందలేదని వాపోయారు.దివ్యాంగుల సమస్యలను పరిశీలించి అర్హులైన వారికి వెంటనే గృహ స్థలాలను మంజూరు చేయాలని వారు కోరారు.ఈ మేరకుపైన ఉన్న అధికారులకు నివేదించి తగిన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో హామీ ఇచ్చినట్లు సమితి సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దత్తాత్రేయ,మంత్రు నాయక్,నాగేశ్వరరావు,సునీత,ప్రవీణ్,నాగూర్ వలి తదితర దివ్యాంగుల పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు.

సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి:ఎమ్మెల్యే వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల : సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అధికారులను ఆదేశించారు.సోమవారం పట్టణం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ - సీపీపీ (పీ-4) కార్యాలయంలో ప్రజా దర్బార్ (గ్రీవెన్స్) కార్యక్రమం నిర్వహించారు.ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు,వినతులు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మఆదేశించారు.

భౌభౌలతో భయాందోళన

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలో వీధి కుక్కల స్వైర విహారం ఎక్కువైంది. వీధుల్లో గుంపులుగా ఉంటున్న కుక్కలను చూసి జనం భయపడుతున్నారు. ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ఏదోఒక చోట రోజూ ఎవరో ఒకరు కుక్క కాటు బారిన పడుతున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలను బయటకు పంపాలంటేనే తల్లిదండ్రులు భయపడుతున్నారు. కుక్కల బెడద నివారించేందుకు అధికార యంత్రాంగం నిర్మాణాత్మక చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలకు ప్రాణ సంకటంగా మారింది. ఎక్కువైంది. రోజురోజుకూ కుక్క కాటు బాధితుల సంఖ్య పెరుగుతోంది. కుక్కల స్వైరవిహారాన్ని కట్టడి చేయడం కష్టతరంగా మారింది. కుక్కల నియంత్రణకు గతంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇప్పుడు కూడా అదే విధంగా నివారించాలని ప్రజలు కోరుచున్నారు.

జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-కనిగిరి : ఈనెల 13న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా హైకోర్టు ఉత్తర్వులు మేరకు సోమవారం కనిగిరి కోర్టు ఆవరణలో కనిగిరి కోర్టు పరిధిలో ఉన్న న్యాయవాదులకు సమావేశం ఏర్పాటు చేసినారు.ఈ సమావేశంలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జూనియర్ సివిల్ జడ్జి బి. రూపశ్రీ మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని అన్నారు.కక్షిదారులు రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోనేటట్లు చూడాలని న్యాయ వాదులకు సూచించారు. వాది, ప్రతివాదులకు లోక్ అదాలత్ పై అవగాహన కలిగించి ఈ జాతీయ లోక్ అదాలత్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోని సివిల్, క్రిమినల్, భరణం, బ్యాంక్ కు సంబంధించిన కేసులను పరిష్కరించుకోనే విధంగా లాయర్లు కృషి చేయాలని అన్నారు.కార్యక్రమంలో కోర్టు పరిధిలోని న్యాయవాదులు పాల్గొన్నారు.

సీఎం,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

విశాలాంధ్ర - పొదిలి: మండలంలోని కుంచేపల్లి గ్రామంలో మార్కాపురాన్ని జిల్లా ప్రకటించిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చిత్రపటానికి రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ అభివృద్ధి అంటే తెలుగుదేశం పార్టీ అని శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కోరిక 1 మార్కాపురం జిల్లా చేయడం, రెండవది వెలిగొండ ప్రాజెక్టు సాధించడం అని అన్నారు. మార్కాపురం నియోజకవర్గం లోని పొదిలి ప్రాంతానికి సమ్మర్ స్టోరేజ్ తీసుకొచ్చిత్వరలో పూర్తి చేసి ప్రజలకి నీటి ఇబ్బందులు లేకుండా చేస్తానని కందుల నారాయణరెడ్డి తెలిపిన విషయాన్ని మరోసారి ప్రజలకు గుర్తు చేశారు. అభివృద్ధి బాటలో తీసుకెళ్తున్న సీఎం చంద్రబాబు మరియు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి పాలాభిషేకం చేయడం చాలా సంతోషంగా ఉంది అంటూ ఆనందం వ్యక్తం చేస్తున్న టీడీపీ నాయకులు డాక్టర్ గీత , సామంతపూడి నాగేశ్వరరావు ,షేక్ రసూల్ , మౌలాలి, యాసిన్ , అంజిరెడ్డి, గునుపూడి భాస్కర్, ఖుద్దూస్ , తానికొండ వెంకట్రావు , యర్రం రెడ్డి వెంకశ్వర రెడ్డి ,రాజు, శ్రీను , కాలేషా, మహిళలు, కార్యకర్తలు, అభిమానులువిరివిగా పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల తగ్గించేందుకు ప్రత్యేక ప్రణాళిక

9 ప్రత్యేక బృందాలకు శిక్షణ

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా తగ్గించేందుకు జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. దీనిలో భాగంగా బాపట్ల జిల్లాలోని ప్రధాన రహదారుల పరిధిలో ఉన్న 19 పోలీస్ స్టేషన్లను గుర్తించి ఆ ప్రాంతాల్లో ప్రమాదాల నియంత్రణ కోసం తొమ్మిది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, వారికి సిసిఎస్ పి.జగదీష్ నాయక్, ఎస్బి రెండు ఇనిస్పెక్టర్ ఎం రాంబాబులతో సోమవారం డిపిఓలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో నుంచి మూడు జాతీయ రహదారులు వెళుతున్నాయని, రాబోయే రోజుల్లో మరో రహదారి అందుబాటులోకి రానుందని, జిల్లాలో జరిగే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జాతీయ రహదారులలోనే నమోదవుతున్నాయని తెలిపారు. ఈ ప్రమాదాలను తగ్గించడంలో భాగంగా తొమ్మిది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, ప్రతి బృందంలో ఇద్దరు పోలీసులు, ఇద్దరు నేషనల్ హైవే సిబ్బంది, మోటార్ వెహికల్ ఇనిస్పెక్టర్ కార్యాలయ సిబ్బంది స్వచ్ఛంద సంస్థల నుండి వాలంటీర్లను ఎంపిక చేసినట్లు చెప్పారు. వారందరికీ డిపిఓలో శిక్షణ ఇచ్చి, రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించడం, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడటం, ప్రమాదం జరిగిన వెంటనే అక్కడికి చేరుకుని బాధితులను సమీప ఆసుపత్రికి తరలించడం, హెల్మెట్-సీట్‌బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పించడం, హైవే ప్రాంతాల్లో ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ నిరోధించడం వంటి కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుందని వివరించారు.

ప్రతి బృందానికి రేడియం జాకెట్లు, ఎలక్ట్రిక్ బాటన్‌లు, టార్చ్ లైట్లు, కోన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. బాపట్ల జిల్లాలో పెనుమూడి వంతెన, రెడ్డిపాలెం టోల్ ప్లాజా, కర్లపాలెం క్రాస్ రోడ్, చీరాలలో మన్నం అపార్ట్‌మెంట్, చిన్నగంజాం టోల్ ప్లాజా, బొల్లాపల్లి టోల్ ప్లాజా, మేదరమెట్ల క్రాస్ రోడ్స్, సంతమాగులూరు టోల్ ప్లాజా ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. అద్దంకి పట్టణం పరిసర ప్రాంతాలు ఇప్పటికే అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వాటితో పాటు ఆరు రోడ్ సేఫ్టీ వెహికల్స్‌తో కూడా సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజలకు క్షేమకరమైన, సురక్షితమైన ప్రయాణాన్ని అందించటం బాపట్ల పోలీసుల ప్రధాన లక్ష్యమని, దీనికి ప్రజలు సహకరించాలని ఎస్పీ తెలిపారు.

జాతీయ రహదారిపై ఆక్రమణలు తొలగించాలి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : జాతీయ రహదారిపై ఆక్రమణలు తొలగించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని కోరుతూ చెరుకుపల్లి ప్రింట్ మీడియా సభ్యులు తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. జాతీయ రహదారి ఏర్పాటు చేసిన దగ్గర నుండి రెండువైపులా చిరు వ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేసుకోవడంతో రోడ్డు ఇరుకుగా మారింది. దీనికి తోడు ఐలాండ్ సెంటర్లో తెనాలి డిపో బస్సులు ట్రాఫిక్కుకు అంతరాయం కలిగించటం తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ట్రాఫిక్ సమస్యల వల్ల రోడ్డు ప్రమాదాల బారినబడి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు కొంతమంది అంగ వైకల్యం బారిన పడ్డారు. ఎంతమంది అధికారులు వచ్చినప్పటికీ ఈ సమస్యను ఏ ఒక్కరు కూడా పరిష్కరించలేదు. పంచాయతీ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, పోలీసులు కలిసి జాతీయ రహదారిపై ఉన్న ఆక్రమణలను తొలగించాలని సభ్యులు ఆమెను కోరారు. సమస్యపై స్పందించిన ఆమె వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా అధ్యక్షులు ఓ చంద్రశేఖర్ రెడ్డి, గౌరవాధ్యక్షులు మంచాల విజయ్ కిషోర్, కార్యదర్శి తలాడి శేషగిరిరావు, కోశాధికారి బడుగు నాగరాజు, అశోక్, వంగర నాగరాజు, చల్లపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిని పరిశీలించిన అధికారులు

జాతీయ రహదారి ఏర్పాటు చేసిన నాటి నుండి కొన్ని గ్రామాలలో రోడ్డు ఆక్రమణలకు గురై ప్రమాదాలు చోటు చేసుకుంటున్న తరుణంలో హైవే అధికారులు, పోలీస్ సిబ్బంది సోమవారం తనిఖీలు నిర్వహించారు. కనగాల నుండి కుంచలవారిపాలెం వరకు గల రహదారిపై ఆక్రమణలు ఎక్కువగా జరుగుతున్నాయని వాటిని సంబంధిత అధికారులతో కలిసి తీసివేసి రోడ్డును క్రమబద్ధీకరించాలని వారు సూచించారు. అంతేకాకుండా ఈ రహదారిపై ప్రమాదాలు చోటుచేసుకునే ప్రాంతాలను వారు గుర్తించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తామన్నారు. యూటర్న్ ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తామన్నారు. రహదారిపై ఉన్న విద్యుత్ దీపాలను ఎక్కువ సమయం ఉంచేలా చర్యలు చేపడతామన్నారు.ముఖ్యంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరించటంలో అధికారులు విఫలం కావడం చేత ఎక్కువ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని త్వరలో దీనికి సంబంధించిన పరిష్కారం సూచిస్తామని వారు తెలియజేశారు. రేపల్లె రూరల్ సీఐ సురేష్ బాబు, ఇంచార్జ్ ఎస్ఐ తిరుపతిరావు, నేషనల్ హైవే అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మారావు కుటుంబ సభ్యులతో గ్రామస్తులకు ఇక్కట్లు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : జిల్లెళ్లమూడి గ్రామంలో వేల్పూరు ధర్మరావు కుటుంబం వలన గ్రామం మొత్తం రోజు రోజుకి ప్రజల మధ్యలో హేళన అవడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ గండికోట సుబ్బయ్య గ్రామస్తులతో కలసి జిల్లా కలెక్టర్‌కి అర్జీ అందుజేశారు. ధర్మరావు కుటుంబ సభ్యులు నుంచి గ్రామానికి విముక్తి కలగాలంటూ గ్రామంలో ధర్మరావు కుటుంబం వల్ల అనేక రకాలుగా గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కలెక్టర్‌కు జిల్లెళ్లమూడి గ్రామ వాసులు ప్రజాసమస్యలు పరిష్కారం వేదికలో జిల్లా కలెక్టర్‌కి తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రెసిడెంట్ గండికోట సుబ్బయ్య మాట్లాడుతూ గ్రామంలో ఈ కుటుంబ సభ్యులు చేస్తున్న అరాచకాలు వలన అందరు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామంలో ఉన్న మంచినీటి చెరువు నందు కుటుంబ సభ్యులంతా కలిసి మూత్ర విసర్జన చేయడం చేస్తున్నారని పలుమార్లు గ్రామస్తులంతా హెచ్చరించినా మీరు మమ్మల్ని ఏమి చేయలేరంటూ కత్తులతో మమ్మల్ని బెదిరించడం లాంటి పనులు చేస్తున్నారని వాపోయారు. వేల్పూరు శ్యామ్ అనే వ్యక్తి గ్రామం మొత్తం ప్రతిరోజు తిరుగుతూ పదునైన కత్తి తీసుకొని గ్రామంలో ఉన్న అందర్నీ చంపుతానని గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. చెరువు, ఇళ్ల స్థలాలు అన్ని నాకిందే ఉన్నాయని గ్రామస్తులంతా నా మాటే వినాలంటూ ప్రతిరోజు పలు రకాలుగా గ్రామస్తులను ఇబ్బందు లు పెడుతున్నారన్నారు. గుడికి వెళ్లే మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతూ అసభ్య ప్రవర్తన కలిగి ఆ కుటుంబస్తులు ఉంటున్నారు తెలియజేశారు. సంబంధిత అధికారులు మా గ్రామానికి వచ్చి ఆ కుటుంబాన్ని సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ని కోరారు.

17న కోటి సంతకాలను గవర్నరుకు అందిస్తాం

విశాలాంధ్ర -ఒంగోలు: ఈనెల 17వ తేదీన వైసిపి శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని వ్యతిరేకిస్తూ సేకరించిన కోటి సంతకాలను మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆధ్వర్యంలో గవర్నర్కు అందజేయడం జరుగుతుందని వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు పేర్కొన్నారు. వైసీపీ జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన జిల్లాలో అన్ని నియోజకవర్గాల పరిధిలో సేకరించిన కోటి సంతకాలను జిల్లా కేంద్రానికి చేర్చాలని పేర్కొన్నారు. అలాగే 15వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి అక్కడి నుండి జిల్లా నలుమూలల నుండి వచ్చిన కోటి సంతకాల వ్యాసులు జెండా ఊపి తాడేపల్లి పంపించడం జరుగుతుందన్నారు. 17వ తేదీన జగన్ గవర్నర్ ని కలిసి కోటి సంతకాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలలో కార్యకర్తలు విలువగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకాన్ని కూటమి ప్రభుత్వం నీరు కాలుస్తుందన్నారు. పేదలను ప్రభుత్వ వైద్యానికి దూరం చేస్తుందన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలలు ఉంటే అన్ని రకాల వైద్యాలు పేదలకు అందుబాటులో ఉంటాయన్నారు. పరకామణి కేసును కోర్టులలో పరిష్కరించబడింద న్నారు. దొంగతనం చేసిన బ్రాహ్మణ కుటుంబం స్వామివారికి రూ. 14 కోట్లు విలువైన ఆస్తులను రాసి ఇచ్చారన్నారు. తీర్పు చెప్పిన జడ్జిని స్వయంగా స్పందించి ఆస్తుల రిజిస్ట్రేషన్ కయ్యే రూ. 50 లక్షలను స్వయంగా భరించారన్నారు. కోర్టుల ద్వారా పరిష్కారమైన కేసును కూటమి ప్రభుత్వం ఎందుకు రాజకీయం చేస్తుందో తెలియటం లేదన్నారు. ఈ సమావేశంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, ఆదిమూలపు సురేష్, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, ఉడుముల శ్రీనివాసరెడ్డి, కసుకుర్తి ఆదెన్న, కనిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్, ఒంగోలు నియోజక వర్గం ఇంచార్జ్ రవిబాబు, రాష్ట్ర కార్యదర్శిలు కెవి రమణారెడ్డి, వై వెంకటేశ్వరరావు, బోట్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

గీతం పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ప్రదర్శన

విశాలాంధ్ర - సింగరాయకొండ : సింగరాయకొండ మండల పరిధిలోని గీతం ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు సోమవారం సైన్స్ ఫెయిర్ ప్రదర్శించి పలువురిని ఆకర్షితులను చేశారు. ఈ సందర్భేగా పాఠశాల చైర్మన్ లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనే కాకుండా శాస్త్ర నైపుణ్యంలోనూ పరిజ్ఞానం కలిగి ఉండాలని, ఇలాంటి ప్రదర్శనలు విరివిగా విద్యార్థులకు అవగాహన కల్పించడం వలన వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నారాయణస్వామి ఆదాయం రూ.1,23,368

విశాలాంధ్ర-సిఎస్ పురం : జిల్లాలో ప్రసిద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానానికి ఆదివారం ఆదాయం రూ.1,23,368లు వచ్చిందని ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. దర్శన టికెట్లు అమ్మకంతో జమ రూ.58,420లు, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా జమ రూ.30,220లు, శాశ్వత అన్నదాన పథకమునకు విరాళాలు రూ.18,180లు, స్వామివారి పంచామృత అభిషేకానికి రూ.16,548లు వచ్చినట్లు తెలిపారు.

ఎన్ఎస్ఎస్‌తో గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర - సింగరాయకొండ : కేంద్ర ప్రభుత్వం పటిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా సింగరాయకొండ మండలం సోమరాజు పల్లి పంచాయతీ పరిధిలోని పిఎన్సిఏ డిగ్రీ విద్యార్థులు సోమవారం ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ నిర్వహించారు. ఈనేపథ్యంలో పియన్సిఏ కరస్పాండెంట్ డాక్టర్ గీతారాణి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ రెండవ రోజు కార్యక్రమం కార్యక్రమంలో భాగంగా పియన్సిఏ కళాశాల డిగ్రీ విద్యార్థులు యూనిట్ వన్ ద్వారా దత్తత గ్రామం సోమరాజుపల్లిలో స్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు తగు సూచనలను ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామర్ ఆఫీసర్ డాక్టర్ సయ్యద్ సుభాని తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ గీతా రాణి, కళాశాల చైర్మన్ పి. శ్రీనివాసరావు అదేవిధంగా గ్రామ సెక్రెటరీ కళాశాల ఉపాధ్యాయులు ప్రసాద్ డేవిడ్ పాల్గొన్నారు.

రేపు 5కే రన్

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మనపహక్కుల పరుగు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 10న బుధవారం చదలవాడ నుంచి నాగులుప్పలపాడు బస్టాండ్ వరకు 5కే రన్ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తేళ్ల రవికుమార్ తెలిపారు. యువత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

గోకుల షెడ్ నిర్మాణానికి బాలకేశవరెడ్డి భూమి పూజ

విశాలాంధ్ర-సిఎస్ పురం : మండలంలోని కోవిలంపాడు పంచాయతీ మిట్టపాలెం గ్రామానికి చెందిన నాయుడు తిరుపతయ్యకు మంజూరైన గోకుల షెడ్ నిర్మాణ పనులకు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టీడీపీ అధ్యక్షులు బొబ్బూరి రమేష్ సూచనలతో సోమవారం కోవిలంపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి అధికారుల సమక్షంలో భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు దొనపాటి మోహన్ రెడ్డి, నారాయణస్వామి దేవస్థానం కమిటీ మాజీ సభ్యులు పాలపర్తి నారాయణరావు , గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, ఉపాధ్యక్షులు రుసుము ఖాజావలి, ఉపాధి హామీ పథకం ఈసి సాయి, ఫీల్డ్ అసిస్టెంట్ తౌఫిక్, మండల మైనార్టీ కార్యదర్శి షేక్ ఖలీల్, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

రిమ్స్ ఎదుట దళితుల సంఘాల ఆందోళన

- టీడీపీ నాయకుల కనుసన్నల్లో టూ టౌన్ సీఐ హై డ్రామా
- యాక్ట్ బలవన్మరణం కేసుగా నమోదు

విశాలాంధ్ర-ఒంగోలు: దళితుల ఆందోళన, దళిత నేతల హెచ్చరికల నేపథ్యంలో ఒంగోలు టూ టౌన్ పోలీసులు దళిత యువతి మైలారి నళినీ అనుమానాస్పద మృతిని క్రైమ్ నెంబర్ 166/25 ఎస్సీ ఎస్టీ యాక్ట్ మరియు బలవన్మరణం కేసుగా నమోదు చేశారు. ఆదివారం మరణించిన మైలారి నళినీ మృతదేహం వద్ద లభించిన సూసైడ్ నోటు ఇతర ఆధారాలను తీసుకువెళ్లిన పోలీసులు కేసు మాత్రం నమోదు చేయలేదు. సోమవారం నళినీ మృతదేహానికి పోస్టుమార్టం, శవ పంచనామా జరిపే క్రమంలో, పోలీసులు నళినీ మరణాన్ని అనుమానాస్పద మృతిగా బీఎన్ఎస్ 194 గా తొలుత కేసు నమోదు చేశారు. దీంతో దళిత నేతలు నీలం నాగేంద్రరావు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరణించిన వ్యక్తి ఎస్సీ మాల కులస్తురాలని, ఆమె బలవన్మరణానికి కారణమైన వ్యక్తి బీసీ కులస్తుడని సూసైడ్ నోట్ రూపంలో స్పష్టమైన సాక్ష్యం ఉన్నప్పటికీ, పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు ఎలా నమోదు చేస్తారని నాగేంద్ర మండిపడ్డారు. టూ టౌన్ సీఐ హై డ్రామాకు దేశం నాయకుల దర్శకత్వం వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత సంఘాల జాతీయ ఐక్యవేదిక నాయకుడు డాక్టర్ చప్పిడి వెంగళరావు, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య తదితరులు పోలీసుల నిర్లక్ష్యాన్ని ఎండ కట్టారు. జిల్లా కలెక్టర్ ఎస్పీలు నళినీ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్ళాలని వెంగళరావు డిమాండ్ చేశారు. నళినీ ఆదివారం మరణిస్తే ఆలస్యంగా కేసు నమోదు చేయడానికి కారణం ఏమిటని నిలదీశారు. ఒంగోలు ఎమ్మెల్యే కనుసన్నల్లో దళిత మహిళ చావులో అన్యాయం చేయడం తగదని నాగేంద్ర నిప్పులు చెరిగారు. పోలీసులు సెక్షన్ మార్చేందుకు మొండికేయడంతో, దళిత నేతలు తీవ్రస్థాయిలో హెచ్చరికలు చేశారు. నళినీ బంధువులు, కబాడీ పాలెం వాసులు పెద్ద ఎత్తున రిమ్స్ వద్దకు చేరుకొని ఆందోళన చేశారు. నళినీ కేసులో నిజాలను సమాధి చేస్తే సహించేది లేదని నాగేంద్ర హెచ్చరించారు. నళినీ బలవన్మరణం కేసులో పోలీసుల వైఖరే అనుమానాస్పదమని నాగేంద్ర తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. దీంతో ఒంగోలు టూ టౌన్ పోలీసులు మైలారి నళినీ మరణాన్ని తొలుత అనుమానాస్పద మృతిగా నమోదు చేసినప్పటికీ, తరువాత సెక్షన్ ఆల్టర్ చేశారు. క్రైమ్ నెంబర్ 166 /2025 బీఎన్ఎస్ సెక్షన్లు 108, ఎస్సీ ఎస్టీ యాక్ట్ సెక్షన్ 3 (2) 5 వేశారు. టూ టౌన్ సీఐ మేడా శ్రీనివాస్ రావు ఆల్టర్ ఎఫ్ ఐ ఆర్ కాపీని కలెక్టరేట్ ముందు ఆందోళన చేస్తున్న నళినీ కుటుంబ సభ్యులు, దళిత నాయకులు, కబాడీ పాలెం వాసులకు అందచేశారు. అన్ని సాక్షాలు ఆధారాలు ఉన్న కేసులోని జిల్లా కేంద్రం, ఒంగోలు పట్టణంలో న్యాయం కోసం దళితులు స్వాతంత్ర్యం వచ్చిన 78 ఏళ్ల తరువాత కూడా ఆందోళన చేయాల్సి రావటం, అగ్రకుల మనువాద ప్రభుత్వాలు దళితుల పట్ల చూపుతున్న వివక్షకు నిదర్శనం అని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కట్ట సుధాకర్, మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము సుజన్ కుమార్, ముప్పవరపు గోపి, కేవీపీఎస్ రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.